
కె.కోటపాడు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు


చోడవరం: గాంధీ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గణేష్


మాడుగుల: జేడీపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజారామ్

అంబేడ్కర్ స్ఫూర్తితో జగన్ పాలన

- ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్
- వాడవాడలా రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి


మాకవరపాలెం: బూరుగుపాలెంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ

కె.కోటపాడు: డాక్టరు బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను అమలు చేస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఆదివారం కె.కోటపాడులో అంబేడ్కర్ 133వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. బూడి మాట్లాడుతూ అణగారిన వర్గాలతోపాటు అన్ని వర్గాల వారికి మేలు కలిగేలా రాజ్యాంగాన్ని లిఖించారన్నారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, సర్పంచ్‌లు యర్రంశెట్టి భవాని, ఎంపీటీసీ బంగారి లక్ష్మి, వంటాకు అప్పాజి, గొర్రుపోటు వెంకటరావు, చీపురుపల్లి అచ్చిబాబు, ఆదిరెడ్డి రామునాయుడు, శ్రీకాంత్ శ్రీను, బండారు ముత్యాలనాయుడు, వంటాకు శ్రీను, డోకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

- కింతాడలో అంబేడ్కర్ విగ్రహానికి ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, రొంగలినాయుడు పాలెంలో సర్పంచ్ పైల కోటేశ్వరరావు, కాలేబు, ఎ.కోడూరు సమీకృత వసతిగృహంలో విద్యార్థులతో కలిసి వసతి గృహాధికారులు పి.గంగునాయుడు, రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కింతాడ కార్యక్రమంలో ఆర్బీకే చైర్మన్ అక్కన్నపాత్రుడు, బి.నారాయణపాత్రుడు, పీఎంసీ కమిటీ చైర్మన్ గాలి ప్రకాష్ పాల్గొన్నారు.

నాతవరం: అంబేడ్కర్ జయంతి వేడుకలు వాడవాడలా నిర్వహించారు. నాతవరంలో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ విగ్రహం పార్కు గ్రంథాలయాన్ని ఏఎంపీ కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, నాతవరం సర్పంచ్ గోలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు ఎంపీటీసీ సభ్యులు చెక్కా ప్రభావతి, మాజీ ఎంపీపీలు నేతల విజయకుమార్, పారుపల్లి కొండబాబు, వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, ఏఎంసీ కోర్ కమిటీ సభ్యులు కాపారపు ప్రభుదాస్ మూర్తి, నానిబాబు, చెక్కా జోగిరాజు, లంక రాంబాబు, పామాయిల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పైల పోతురాజు, ఏఎంసీ మాజీ డైరెక్టరు ఇట్టంశెట్టి సీతారామమూర్తి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జైభీమ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రావికమతం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి కార్యక్రమం కొత్తకోటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ కాలనీ–1లో సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఆ మహనీయుని విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు ఘన నివాళులర్పించారు. అనంతరం వంద మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

మాడుగుల: బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టరు బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. ఆదివారం జేడీపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తి పాల్గొన్నారు. మాడుగులలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనువాసరావు, సుందరరాజు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు దేవరాపల్లి శ్రీనివాసరావు, సయ్యపురెడ్డి సత్తిబాబు, వేమన గణేష్, జవ్వాది వరహాలు, ఎడ్ల హేమంత్‌కుమార్ పాల్గొన్నారు. సత్యవరంలో ఎంపీటీసీ తలారి అప్పారావు, కాళ్లరాజు, వేపాడ రాజేష్, గొకేడ అప్పలనాయుడు, కింతలిలో జామి చిన్న, సుంకరి శ్రీనువాసరావు, మైచర్ల నాయుడుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

మాకవరపాలెం: అంబేడ్కర్ జయంతిని మండలంలోని గిడుతూరు, రాచపల్లి, మాకవరపాలెం, తామరం, బూరుగుపాలెం, తదితర గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బూరుగుపాలెంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, ఎంపీటీసీ రుత్తల యర్రాపాత్రుడు, సర్పంచ్ రమణ నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రరావు, తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నేతలు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి గోవింద, తూర్పుకాపు సంఘ అధ్యక్షుడు గొంతిన హరిబాబు, అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గొలుగొండ: ఏఎల్‌పురంలో డాక్టరు బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ గజ్జలపు మణికుమారి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షురాలు, సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జోగుంపేట, గొలుగొండ, చీడిగుమ్మల తదితర ప్రాంతాల్లో ఆయా గ్రామ పెద్దలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు.

దేవరాపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టరు బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విప్లవాత్మక పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ. అన్నారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం వేచలంలో డాక్టరు బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పేద, బడుగు, బలహీన వర్గాల అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. సర్పంచ్ నాగిరెడ్డి శతారినాయుడు, స్థానిక అంబేడ్కర్ యూత్ సభ్యులు, దళిత సంఘ నాయుకులు పాల్గొన్నారు.

- ప్రజాస్వామ్య పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు కేపీ రమణ, మండలాధ్యక్షుడు కొరుపోలు శ్రీనుల ఆధ్వర్యంలో దేవరాపల్లి నాలుగు రోడ్ల కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెనుగుపూడి డాక్టరు బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ సీహెచ్ రవీంద్రనాథ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి కొరతం కృష్ణ రూ.6 వేలతో సమకూర్చిన వాలీబాల్ కిట్‌ను విద్యార్థులకు ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ అందజేశారు. కాశీపురం హైస్కూల్‌లో హెచ్ఎం పి.బి.టి.సుందరీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంబేడ్కర్, కల్పనా చావ్లా, మదర్ థెరిసా, తదితర మహనీయుల వేషధారణలో విద్యార్థులు విశేషంగా ఆకట్టుకున్నారు.

చోడవరం: మండలంలోని గాంధీ గ్రామం, లక్కవరం, దుడ్డుపాలెం గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్‌లు గాడి అప్పారావు, శీరం రెడ్డి వెంకటరమణ, మాలిబాబు పాల్గొన్నారు. చోడవరం అంబేడ్కర్ భవనం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ ట్రస్ట్ ప్రతినిధులు నడుపూరి సన్యాసిరావు, దేముడు మాస్టారు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, వేచలపు ప్రకాష్, జుంజూరి అప్పారావు, వరప్రసాద్ పాల్గొన్నారు. గోవాడలో ఏఎంసీ చైర్మన ఏడువాక సత్యారావు పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. చోడవరం వాకర్స్ క్లబ్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు, క్లబ్ ప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. గజపతినగరంలో ఏపీ హిస్టరీ అథారిటీ కమిటీ డైరెక్టర్ తంగుడుబిల్లి జగ్గారావు, సర్పంచ్ మళ్ల శ్రీను, గౌరీపట్నం ఎస్సీ కాలనీలో సర్పంచ్ కోన చంద్రరావు, ఎస్సీ సెల్ ప్రతినిధి సుర్ల గణేష్ పాల్గొన్నారు.


నాతవరంలో ఏఎంసీ కోర్ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు

నర్సీపట్నం: బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. మున్సిపాలిటీ పరిధి బలిఘట్టంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. డీహెచ్‌పీఎస్ గౌరవాధ్యక్షుడు డి.సిహెచ్.రాజుబాబు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

చీడికాడ: అంబేడ్కర్ యూత్, వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చీడికాడలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఇక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎంపీపీ కురచా జయమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు నివాళులర్పించారు. ఖండివరం, అప్పలరాజుపురం, జైతవరం, జేబీపురం, అర్జునగిరి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తాడి సాగర్, నాయకులు లాలం జానకీరాం, చుక్కా అప్పలనాయుడు, కురచా నారాయణమూర్తి, పరువాడ మహేష్, సలుగు అప్పలనాయుడు, మోసూరి సన్నిబాబు, ఈర్లె చైతన్య, సిమెంట్ నాయుడు, అప్పారావు, మహేష్ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: కె.జె.పురం హౌసింగ్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ జామి రమణబాబు, నాయకులు, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. కింతలి వల్లాపురం కార్యక్రమంలో సర్పంచ్ టి. రాంబాయి, రాంబాబు, అంబేడ్కర్ యువజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఎం. కృష్ణాపురంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు వేచలపు సహదేవుడు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒమ్మలిలో అంబేడ్కర్ విగ్రహానికి రావ్ రాంజీ సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి ఎలూసూరి గాటీలు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ సుంకర సింహాచలంనాయుడు, మాజీ ఎంపీటీసీ నందారపు గంగరాజు పాల్గొన్నారు. వంటర్లపాలెంలో మాజీ ఎంపీటీసీ గంగుపాం కనకరావు, వీఆర్ఏల సంఘం నాయకుడు దోని అప్పారావు కార్యక్రమం నిర్వహించారు.

బుచ్చెయ్యపేట: డాక్టరు బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు బుచ్చెయ్యపేట, వడ్డాది, విజయరామరాజుపేట, రాజాం, గున్నెంపూడి, లోపూడి, ఎల్బీపురం, బంగారుమెట్ట, శింగవరం తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఆ మహనీయుని విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, దళిత సంఘాల జిల్లా యువజన అధ్యక్షుడు బూసి కోటి, నాయకులు కోరుకొండ రమణ, బూబూరావు, బండి రాజారావు, సీరా అర్జునరావు, గుడాల ఆనంద్ పాల్గొన్నారు.


కింతాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ ముత్యాలనాయుడు


ఎం. కృష్ణాపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సహదేవుడు


మాడుగుల బస్టాండ్‌లో


బుచ్చెయ్యపేట: వడ్డాదిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


నాతవరం: చమ్మచింత సభలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి


రావికమతం: పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం


గొలుగొండ: ఏఎల్‌పురంలో అంబేడ్కర్‌కు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


వేచలంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ


దేవరాపల్లి: తెనుగుపూడి గురుకుల విద్యార్థులకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్


రావికమతం: కొత్తకోటలో మహనీయుని విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజా ప్రతినిధులు


చోడవరం: లక్కవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ధర్మశ్రీ


కె.కోటపాడు: ఎ.కోడూరు వసతి గృహంలో విద్యార్థుల నివాళి


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అంబేడ్కర్ యూత్, నాయకులు


మాడుగులరూరల్: కింతలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

క్లుప్తంగా

వైభవంగా రాముడి పెళ్లిరాట మహోత్సవం


పెళ్లిరాట మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

మాకవరపాలెం: శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం స్థానిక రామాలయం వద్ద రాముడి పెళ్లిరాట మహోత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 17న శ్రీరామనవమిని ప్రతి గ్రామంలోనూ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. అదేరోజు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేయనున్నారు.

ఉత్సాహంగా గుర్రప్పందాలు


దౌడు తీస్తున్న గుర్రం

గొలుగొండ: లింగంపేట నూకాలమ్మతల్లి పండగ సందర్భంగా ఆదివారం గుర్రప్పందాలు ఉత్సాహంగా నిర్వహించారు. పందేలు తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలైన లింగంపేట, గింజర్తి, రేఖపల్లి, చోద్యం, విప్పలపాలెం, గాదంపాలెం తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి 13 గుర్రాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులను కమిటీ సభ్యులు ప్రదానం చేశారు.

చలివేంద్రం ప్రారంభం


మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ లక్ష్మీనారాయణ


కె.కోటపాడు: వేసవిలో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఆయా గ్రామాల పెద్దలపై ఉందని ఎస్.ఐ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక మూడు రోడ్లు కూడలి వద్ద దండు ముత్యాలమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. సామాజిక బాధ్యతతో ఆటో యూనియన్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆటో యూనియన్ సభ్యులు దేముడుబాబు, రమణ, పేరినాయుడు, రాజునాయుడు పాల్గొన్నారు.

జగనన్న వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు


తురకలపూడిలో ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తున్న నాయకులు

బుచ్చెయ్యపేట: ముఖ్యమంత్రిగా జగనన్న రెండో సారి గద్దె నెక్కితేనే సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని జెడ్పీటీసీ దొండా రాంబాబు, పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కరణం ధర్మశ్రీ, బూడి ముత్యాలనాయుడులకు మద్దతుగా ఆదివారం వారు తురకలపూడి, పెదమదీన తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల ఇన్‌చార్జి గేదెల శేషు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, చోడవరం నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు కరణం సూర్య మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అధికారం కోసం మాయమాటలు చెబుతున్నారని విమర్శించారు. సర్పంచ్ గోవింద, కేవీఆర్ నాయుడు, మాజీ సర్పంచ్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఠారెత్తిస్తున్న ఎండలు



రోలుగుంట: ఠారెత్తిస్తున్న ఎండలకు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకే బీఎన్‌రోడ్డు బోసిపోయింది. ప్రయాణికులు అత్యవసర ప్రయాణాలను సైతం మానుకున్నారు. ఎండలకు ఆస్పత్రిలో రోగులు, ఇళ్లలో వృద్ధులు, చిన్నారులు విలవిల్లాడారు.

నేడు పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

చోడవరం/నాతవరం: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధ్యక్షతన చోడవరంలో సోమవారం ఉదయం 10 గంటలకు, ఎమ్మెల్యే గణేష్ అధ్యక్షతన నాతవరంలో సాయంత్రం ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, పార్టీ పరిశీలకులు, ముఖ్య నాయకులు హాజరవుతారని ఎమ్మెల్యే ధర్మశ్రీ, వైఎస్సార్‌సీపీ నాతవరం మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ నాయకులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొనాలని కోరారు.

ఆకట్టుకున్న జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పోటీలు


ఎడ్ల పరుగు పోటీలు

మాడుగుల రూరల్: పెంటసేరి కళ్లాల వద్ద గంగాలమ్మ తల్లి తీర్థం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పరుగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించడానికి గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.


ఘటాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

జిల్లా స్థాయి ముగ్గులు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం


వారోత్సవాలను ప్రారంభిస్తున్న సతీష్


మాడుగులలో వారోత్సవాలు ప్రారంభిస్తున్న దృశ్యం

చోడవరం రూరల్: చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు తావిస్తుందని చోడవరం అగ్నిమాపక దళాధికారి బి.వి.రామస్వామి అన్నారు. ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద వారోత్సవాలను ఫైర్ క్రాకర్స్ హోల్‌సేల్ వ్యాపారి సతీష్ జెండా ఊపి ప్రారంభించారు. వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలు–నివారణ పట్ల పలు కూడళ్ల, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు ఫైర్ ఆఫీసర్ తెలిపారు. గతేడాది 65 ప్రమాద సమాచారాలు అందగా, ఈ నెలలో ఇప్పటి వరకు 16 కాల్స్ రావడంతో వాటిని నివారణకు తమ వంతు కృషి చేసినట్టు చెప్పారు. తమ పరిధిలో చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, దేవరాపల్లి, కె.కోటపాడు, చీడికాడ మండలాల పరిధిలో ప్రమాద నివారణ విధులను నిర్వహించాల్సి ఉందన్నారు. స్టేషన్ ఇన్‌చార్జులు ఎస్.హెచ్.సి.ప్రసాద్, సి.మల్లునాయుడు, ఎల్ఎఫ్ కె.రాము, శేఖర్‌నగేష్, బాబ్జీ పాల్గొన్నారు.

ప్రజాదరణ చూడలేక సీఎం జగన్‌పై దాడి

- ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ ఆధ్వర్యంలో నల్లరిబ్బన్లతో నిరసన


నల్లరిబ్బన్లతో ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ, పార్టీ నాయకుల నిరసన

కె.కోటపాడు: రాష్ట్రంలో ఐదేళ్లపాటు సుపరిపాలన అందించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి బస్సు యాత్ర ద్వారా వస్తున్న అపూర్వ ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ నాయకుల కనుసన్నలలోనే దాడి చేశారని వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ ఆదివారం కె.కోటపాడులో ఆమె వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి నల్లరిబ్బన్లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అడుగడుగునా సీఎం జగన్‌కు జనం బ్రహ్మరథం పడుతుంటే, జీర్ణించుకోలేక చంద్రబాబు, టీడీపీ నాయకులు ఇటువంటి భౌతిక దాడులకు వ్యూహ రచన చేశారన్నారు. ఇప్పటికైనా జగన్‌ను ప్రజాక్షేత్రంలో ధైర్యంగా ఎదుర్కోవాలని, అంతేగానీ భౌతిక దాడులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, శ్రీకాంత్ శ్రీను, బొడ్డు శ్రీను, డోకల అప్పలనాయుడు, బోకం సత్యనారాయణ, చిరికి ప్రసాద్, హితేష్ పాల్గొన్నారు.